వందశాతం పన్నులు వసూలు చేయాలి

■ వేమనపల్లి ఎంపీడీవో లక్ష్మయ్య

వేమనపల్లి, డిసెంబర్ 7 : గ్రామాల్లో వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపురావు సూచించారు. వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పన్నులను వసూలు చేయడంతో పాటు, పల్లె ప్రగతి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా అంబుడ్స్‌మెన్ శివరాం ఉపాధి హామీ పథకంలో వచ్చిన అన్ని రకాల ఫిర్యాదులకు పరిష్కార మార్గాలు తెలియజేశారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, కొత్త పనులను ఎంపిక చేయాలని, నర్సరీల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో సత్య ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మయ్య

కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో ఉపాధి తనిఖీ చేస్తున్న బృందాలు

ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్ ప్రారంభం

కోటపల్లి, డిసెంబర్ 7: కోటపల్లి మండలంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పై గురువారం సామాజిక తనిఖీలు ప్రారంభమయ్యాయి. 2022 జనవరి నుంచి 2023 మార్చి 31 వరకు కోటపల్లి మండలంలో సుమారుగా ఆరు కోట్లకు పైగా పనులు జరగగా, ఎస్సార్పీ రవి ఆధ్వర్యంలో తనిఖీలు ప్రారంభమయ్యాయి. మొత్తం 14 బృందాలు గ్రామాల్లోకి ఉపాధి పనులను పర్యవేక్షించి వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు కూలీల వద్దకు వెళ్లి పనుల పై ఆరా తీస్తున్నారు. ఈ తనిఖీలు వారం రోజులు సాగనుండగా, పూర్తయిన అనంతరం ప్రజా వేదికను ఏర్పాటు చేసి తనిఖీ నివేదికలు చదివి వినిపించనున్నారు.

మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్‌గా దేవేందర్

చెన్నూర్, డిసెంబర్ 7: చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా టేకుమట్ల దేవేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. దేవేందర్ ఇదే పాఠశాలలో ఉపాధ్యాయు డిగా ఏప్రిల్ 2019 నుంచి పని చేస్తున్నారు. ఇప్పటి వరకు మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు

హాజీపూర్, డిసెంబర్ 7: తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఐడీవోసీ కార్యాలయంలోని వివిధ జిల్లా కార్యాలయాల నుంచి జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవో జిల్లా సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సంయుక్త కార్యదర్శి సునిత, నాయకులు తిరుపతి, లక్ష్మణ్ కుమార్, ప్రణవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో కాంప్లెక్స్ సమావేశం

మాదిరి పాఠ్యాంశం బోధిస్తున్న ఉపాధ్యాయుడు

దండేపల్లి, డిసెంబర్7: దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం గురువారం నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధించాలన్నారు. ప్రయోగాల ద్వారా బోధిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పాత రమేశ్, సీఆర్పీ గరిగె నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం చేయాలి

దుబ్బపల్లెలో మాట్లాడుతున్న నిర్వాసితులు

జైపూర్, డిసెంబర్ 7: శ్రీరాంపూర్ ఓసీపీ విస్తరణలో జైపూర్ మండలంలోని రామారావుపేట అనుబంధ గ్రామమైన దుబ్బపల్లి గ్రామం పూర్తిగా ముంపునకు గురవుతుండగా, నిర్వాసితులకు అన్యాయం జరుగుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఓ దిన పత్రికలో వచ్చిన వార్త పూర్తి అవాస్తవమన్నారు. బాధితులు మాట్లాడుతూ సింగరేణి అధికారులు నిర్వహించిన నిబంధనల ప్రకారం ఉన్నవారిలో 103 మంది అర్హులుగా, 65 మందిని అనర్హులుగా గుర్తించడం అన్యాయమని పేర్కొన్నారు. సర్వే సమయంలో అధికారులకు డబ్బులు ఇచ్చామనడంలో వాస్తవం లేదని తెలిపారు. బాధితులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వలేదని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో పని చేసిన లీడర్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి లేనిపోని ఫిర్యాదులు చేస్తూ నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోయారు. అధికారులు సర్వే నిర్వహించిన సమయంలో పూర్తి ఆధారాలు సేకరించి నిర్ధారణ జరిగిన తరువాతే, రిపోర్టులు పంపినట్లు తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల్లో ఉన్న విభేదాల కారణంగానే నిర్వాసితులపై లేని పోని ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గతంలో నిర్వహించిన సర్వేలో అనర్హులుగా గుర్తించిన వారిని మరొక్కసారి సర్వే చేసి అర్హులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

సింగాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీ ఆలయం వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాన పూజలు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 7: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్ పునరావాసకాలనీలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి సమేత బొడ్డురాయి సహిత పోచమ్మతల్లి పంచకుండాలత్మక యంత్రమూర్తి స్థిర స్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పోచమ్మతల్లి పంచకుండాత్మక యంత్ర మూర్తి స్థిర స్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు సాయంతో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అర్చకులు బుడి అరుణ్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

■ ఆమోదించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్లు

■ కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని డిమాండ్ చేస్తున్న ఆ పార్టీ శ్రేణులు

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్లు

బెల్లంపల్లి, డిసెంబర్ 9: బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానాన్ని ఆమోదించాలని కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ సంతోష్ బదావత్‌కు అవిశ్వాసంపై కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేసిన వినతిపత్రం సమర్పించారు. అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించి, కొత్త వారిని ఎన్నుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. కౌన్సిలర్లు అఫ్సర్ షేక్, దామెర శ్రీనివాస్, పోతరాజుల లీల, కీంశెట్టి సరిత, అనితా యాదవ్, ఎలిగేటి సుజాత, పోలు ఉమాదేవి, సూరం సంగీత, సుకేశిని భరద్వాజ్, తుంగపల్లి సుజాత,కొక్కెర చంద్రశేఖర్, గురుండ్ల లక్ష్మి, రాజనాల కమల, నెల్లి శ్రీలత, కొమ్ముల సురేశ్, పత్తిపాక రేణుక, బొడ్డు విజయతిరుమల, భుక్యా రామునాయక్, మాటూరి మధు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని పోస్టులు

బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే ఆమె కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆ పార్టీ నాయకులే జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఆమెను చేర్చుకోవడంపై కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియాలో ప్రతిఘటిస్తూ పోస్టులు పెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతారనే ముందస్తు జాగ్రత్తగా రాత్రికి రాత్రి హైదరాబాద్ వెళ్లి కండువా మార్చుకున్నారని ఆరోపించారు. చేరికను రద్దు చేయకుంటే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

దివ్యాంగులతో సింగరేణి అధికారులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 7: దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఈ పోటీలను శ్రీరాంపూర్ ఏరియా ఎస్‌వోటూజీఎం రఘుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ఎవరూ చిన్నచూపు చూడొద్దన్నారు. యాజ మాన్యం దివ్యాంగులను ప్రోత్సహించడానికి ఏటా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో విజయం సాధించిన వారికి అధికారులు బహుమతులు అందజేశారు. డీజీఎం పర్సనల్ అరవిందరావు, సివిల్ డీజీఎం ఆనంద్‌కుమార్, సీనియర్ పీవో కాంతారావు, స్పోర్ట్స్ హానర్ సెక్రటరీ పాలకుర్తి రాజు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ చాట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

శ్రీరాంపూర్, డిసెంబర్ 7: శ్రీరాంపూర్ కాలనీలో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బీ రాజేశం ఆధ్వర్యంలో భక్తాంజనేయాలయం నుంచి కాలనీ పుర వీధుల్లో నగర సంకీర్తన చేశారు. గురుస్వాములు బొడ్డు లక్ష్మణ్ మాట్లాడుతూ శుక్రవారం శ్రీరాంపూర్‌కాలనీ ప్రగతీ స్టేడియంలో కేరళకు చెందిన శ్రీ సంజీవ నంభూద్రి గురుస్వామితో జిల్లా స్థాయి అయ్యప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తుల పాప ప్రక్షాళనకు అయ్యప్ప స్వాములతో అగ్నిగుండాల్లో నడిపిస్తామన్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు మేడవేణ చందర్, వంగ శివకుమార్, కార్యదర్శి ముల్కల్ల రవికృష్ణ, సురేందర్, ఐలయ్య, హరీశ్, శ్రావణ్, బన్ని, సీహెచ్ లోహిత్, పుట్ట రవి, ప్రసాద్, బొద్దున రమేశ్, చారి, రామలింగం, కుమారస్వామి, ఆర్ మధు, క్రాంతి, దాసరి నవీన్, సీహెచ్ సదానందం, వేణు, రాజు, రమేశ్, కొండాల్‌రెడ్డి, అశోక్, రంజిత్, శ్రీకాంత్, ఐలయ్య, వంగ శ్రీనివాస్, రాజ్‌కుమార్, సత్తయ్య, క్రాంతి పాల్గొన్నారు.

ర్యాలీ తీస్తున్న అయ్యప్ప స్వాములు